## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**కొడంగల్‌రూరల్, జూన్ 5 (ప్రభాతవార్త):** రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో రైతుల భూసంబంధిత సమస్యలను పరిష్కరించ ఎకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త


## పర్యావరణాన్ని కాపాడుకుందాం
### ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్

**ధారూర్, జూన్ 5, ప్రభాతవార్త;** మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని శ్రీసత్యసాయి గ్రామీణ సర్వజానిక కేంద్రం కెరెల్లి ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవ పురస్కరించుకొని శ్రీ సత్యసాయి సేవా సమితి బాల వికాస్ విద్యార్థులు యువకులు సేవలో పాల్గొని వికారాబాద్‌కు వెళ్లే మార్గంలోని అనంతగిరి మొదటి ఘూటు నుంచి అనంతపద్మనాభ స్వామి ఆలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అయితే పని నిమిత్తం తాండూర్ వెళ్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చిన్నారులకు, విద్యార్థులకు యువకులకు కారులో నుంచి బయటకు వచ్చి అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సేవాదల్ సభ్యులు శశిధర్‌రెడ్డి, నవరత్నారెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఇంద్రరెడ్డి, నరసింహారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు,

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జూన్ 5, ప్రభాతవార్త;** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ అవరణలో గల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం నాడు అదనపు కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. గుర్తుంపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచారు. ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్‌లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత రిజిస్టర్‌లను పరిశీలించి సంతకాలు చేశారు. కలెక్టర్ గారితో పాటు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్‌డిఓ వాసుచంద్ర, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్‌హలీ, వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## ఈ నెల 12,13 తేదీలలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 5 ప్రభాతవార్త :** ఈ నెల 12,13వ తేదీలలో నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయ ఆడిటోరియంలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి యస్. వెంకటేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ...శిక్షణా తరగతులకు హాజరుకావడానికి ఆసిక్తిగల వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఈనెల10వ తేదీలోపు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఐపిఎల్ చాలెంజ్..!
### అర్ధనగ్నంగా.. చెప్పుల దండాతో యువకుడి హాల్‌చల్
### వైరల్‌గా మారిన తాండూరు యువకుని ప్రదర్శన



**తాండూరు, జూన్ 5, ప్రభాతవార్త :** ఐపిఎల్ మ్యాచ్‌లు జట్ల మద్యనే కాకుండా.. అభిమానుల మద్య కూడా పోటీ తీవ్రంగా ఉందని వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన యువకులు రుజువుచేసుకున్నారు. అభిమాన జట్ల మద్య చాలెంజ్‌లు చేసుకోవడం.. వాటిని నిలుపుకోవడం కోసం ఎంతకైనా దిగజారుతున్నారు. ఇటీవల జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్సీబి, పంజాబ్ జట్లపై చాలెంజ్‌లు చేసుకున్న తాండూరు ప్రాంతానికి చెందిన యువకులు .. మ్యాచ్‌లో ఆర్సీబి గెలుపొంది ఫైనల్ కప్ కొడితే .. తాండూరు బస్టాడ్‌లో అరగుండుతో పాటు చెప్పుల దండాతో అర్ధనగ్నంగా తిరుగుతానని చాలెంజ్ చేసుకున్నారు. వీటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోస్టులు కూడా చేశారు. ఫైనల్ మ్యాచ్‌లో ఆర్సీబి గెలుపొందడంతో ఆ యువకుడు చేసిన చాలెంజ్ కోసం తాండూరు బస్టాండ్‌లో అరగుండుతో పాటు చెప్పుల దండాతో అర్ధనగ్నంగా తిగిన వీడియేను కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోస్ట్ చేయడంతో.. ఆ వీడియేలు వైరల్‌గా మారాయి. ఐపీఎల్ మ్యాచ్ చాలెంజ్ పిచ్చిపై నెటిజన్లతో పాటు.. ప్రజలు కూడా ఇంతకు దిగజారుతారా అంటూ.. విమర్శలు చేస్తున్నారు.

## ఉచితంగా కుట్టు మిషన్‌ల పంపిణీ

**కొడంగల్, జూన్ 5ప్రభాతవార్త** స్వయం ఉపాధి ద్వారా మైనార్టీ



మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం తెలంగాణా మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ కింద ఉచితంగా కుట్టు మిషన్‌లు పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యుసుఫ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మేన్ ఉషారాణి అన్నారు. గురువారం కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో ముస్లీం మహిళలకు వారు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆర్ధికంగా వెనుకబడిన మైనార్టీ మహిళలజీవనోపాధి మెరుగుపరచడానికి పథకాన్ని ప్రారంబించిన సీఎంరేవంత్‌రెడ్డికివారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, రమేష్, మునీర్‌లతో పాటు ఆసీఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ఎదగాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్5:** యువతస్వయం ఉపాధితో వ్యాపారవేత్తగా ఎదగడంతో పాటు తోటి వారికి ఉపాధిని కల్పించేందుకు అవకాశాలు ఉంటాయని బీఆర్‌ఎస్‌యువనాయకుడు వై.మురళీకృష్ణ యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని శరణబసప్ప కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాండ్ కలెక్షన్ ఫూట్‌వేర్, శ్రీ వెంకటరమణ మోటార్స్ సర్వీసింగ్ షాపులను ప్రారంభించారు. నేటి పోటీ ప్రపంచంలో మనం నిర్వహించే వృత్తిలో నైపుణ్యం, క్రమశిక్షణ ఉంటే మనం ఎంచుకున్న రంగంలో ఖచ్చితంగా రాణించగలమని అభిప్రాయపడ్డారు. ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, రవిగౌడ్, యాదయ్య, నాయకులు జిల్లేడు వెంకటేష్, అంచ రాజు, పాల్గొన్నారు.

# రైతు విజ్ఞప్తులను... సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్



రెవెన్యూ సదుస్సులో పాల్గొని మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.

జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్5 ప్రభాతవార్త :** భూ భారతిలో భాగంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గత మూడురోజులుగా కొనసాగుతున్న రెవెన్యూ సదుస్సులకు రైతుల ద్వారా వస్తున్న వినతులను స్వీకరించి వాటిని సత్వరమే పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలం గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదుస్సులో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పాల్గొని రెవెన్యూ సదస్సులను సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని అర్జీలను పరిష్కరిండానికి చేపట్టాల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి చేపట్టిన నూతన ఆర్‌ఓఆర్‌భూ భారతిచట్టం - 2025 అమలులో భాగంగా జరుగుతున్న రెవెన్యూ సదస్యులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేదిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనెంబర్‌మిస్సింగ్‌పట్టాపాస్ పుస్తకాలు లేకపోవడం ,ప్రభుత్వభూములను నవీకరించడం, సాధాబైనామా కేసులు, హద్దులు నిర్ధారణ, పార్ట్ -బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిని దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త ఆర్‌ఓఆర్ 2025 - చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు -14వ తేదీలోపు భూభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాలలో అందుబాటులో ఉండిఅర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదుస్సుల్లో ప్రభుత్వం పరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్‌చేసినదరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు రైతులు, ప్రజలు సహకరించాలని సూచించారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైనా విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్‌డెస్క్ సిబ్బందినిఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్‌నగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు
### -సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

**దుద్యాల్, జూన్ 5ప్రభాతవార్త** అపరిష్కతంగా ఉన్న భూసమస్యలపరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తెలిపారు. రైతులు ఈసదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసదస్సులో సాదా బైనమాలు, పెండింగ్ మ్యూటేషన్‌లు, సక్సెషన్, విస్తీర్ణంలో తప్పొప్పుల సవరణ, భాగం పంపిణీతదితర అన్ని రకాల సమస్యలు పరిష్కరించుకోవచ్చని, అందుకే ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా గురువారం దుద్యాల్ మండల కేంద్రంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హజరైయ్యారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ ధరఖాస్తులు స్వీకరించడమే కాకుండా వారితో ముఖాముఖి మాటా ్లడి వారి సమస్యలకు పరిష్కారం, సమాధానాలను తెలియజేశారు. మండల కేంద్రంలో 80 వరకు ధరఖాస్తులు రాగా వీటిలో పెండింగ్ మ్యూటేషన్‌లు, భాగ పంపిణీ, పట్టా పాసుపుస్తకాలలో తప్పుల సవరణకు సంభందించి అధికంగా వచ్చాయి. సదస్సుకు వచ్చిన రైతులు, ప్రజలతో సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ పాసుబుక్‌లలో ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవచ్చని, చిన్నచిన్న పొరపాట్లను సవరించుకోవచ్చని తెలిపారు. రైతులు తప్పనిసరిగా వారి భూమికి సంభందించిన కాగితాలను కలిగి ఉంటే



రెవెన్యూ సదస్సుకు హజరైన సబ్‌కలెక్టర్

సులభంగా పట్టా అవుతుందని, పట్టాలు పొందడం వల్ల రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే లాభాలు, పథకాలు అన్నింటిని పొందవచ్చని అన్నారు. ప్రతే ్యకించి రైతు భరోసా, రైతుభీమా, బ్యాంకు రుణాలు తదితర వాటిని పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిషన్, నాయబ్‌తహశీల్దార్ వీరేష్‌బాబు, ఆర్ఐ నవీన్‌కుమార్, అవరేటర్ నరేష్, స్థానికనాయకులువెంర్గ వెంకటయ్య, వేణుగోపాల్, శ్రీశైలం, ఖాజాలతో పాటు రైతులు పాల్గొన్నారు.

## జిల్లాను ప్లాస్టిక్ రహితజిల్లాగా రూపొందించాలి
### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, జూన్ 5, ప్రభాతవార్త;**



వికారాబాద్ జిల్లానుప్లాస్టిక్‌రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు .గురువారం నాడు అటవీశాఖ అద్వర్యంలో ఎండింగ్ ప్లాస్టిక్‌పోలిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ. ప్లాస్టిక్ అనేది నిత్య జీవితంలో బాగమై చివరకు మన ఆహరంలో మాక్రో ప్లాస్టిక్ రూపంలో చేరుతుందని అది మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ ప్లాస్టిక్ రహిత జీవన విధానంలోకి మారాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాపాడాలని మొక్కలు నాటడం, పెంచడం, జీవిత చర్యల్లో భాగం కావాలన్నారు. కాలుష్య మరియు ప్లాస్టిక్ రహిత జిల్లాగా ఏర్పాటు చేయాలని సమాజంలోనిప్రతి వ్యక్తి పర్యావరణాన్ని కాపాడుతాననని ప్రతిన బూనాలన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణం అందించెందుకు మొక్కలు నాటి వాటిని పెంచి కాపాడాలని పిలుపునిచ్చారు. అనంతరం త్వరలో అనంతగిరి ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మారుస్తామన్నారు. అనంతగిరి అర్బన్ పార్కులో జరిగే అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు తొందరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు అదేశించారుజిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అటవీరేంజ్, ఆఫీసర్ శ్యామ్‌కుమార్, రాజేందర్, ప్రతిమ, అటవీసెక్షన్ అధికారి అరుణ, ఉద్యాన్ కేర్ స్వచ్ఛంద నమస్త నిర్వాహకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధీనంలోని గంజాయి అమ్మకం: కానిస్టేబుల్ నిర్వాకం



**తనిఖీల్లో పట్టుకున్న షాద్‌నగర్ పోలీసులు**
**1.5 కిలోల గంజాయి పట్టివేత,**
**షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ వెల్లడి**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్5):** షాద్‌నగర్‌లో పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తున్న సమయంలో ఓ యువకుడిని అదుపులోకి తీసుకోగా అతని వద్ద కిలోన్నర గంజాయి లభించింది. తీగ లాగితే డొంక కదిలినట్లు తాండూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ అయిన గంజాయిని బయటకు తీసి ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ దీనిని తన బంధువు ద్వారా విక్రయించేందుకు తీసుకెళ్తుండగా షాద్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంచలన సంఘటన వివరాలను షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్‌కుమార్ గురువారం మీడియాకు వెల్లడించారు. ఈనెల 4న పట్టణంలోని ఫరూఖ్‌నగర్ యాదవ కాలనీ ఈద్గా వద్ద స్థానిక ఎస్ఐ దేవరాజ్ వాహనాల తనిఖీ చేస్తుండగా అంజద్ (32) అనే యువకుడు చేతిలో కవర్ పట్టుకొని అనుమానాస్పదంగా వెళ్తుండగా పోలీసులు అతన్నిసోదా చేశారు. చేతిలో కవర్‌లో గంజాయి వాసనను పసిగట్టి ఎస్ఐ దేవరాజ్ తదితర సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారని సీఐ తెలిపారు. వికారాబాద్ జిల్లా తాండూరు ఎక్సైజ్ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గులాం సుల్తాన్ అహ్మద్ (52) సీజ్ చేసి ఉంచిత గంజాయిని బయటకు తీసి తనకు వరుసకు కుమారుడైన అంజయ్‌కు అమ్మాలని అందజేశాడని పేర్కొన్నారు. ఈ గంజాయిని అమ్మే క్రమంలో అంజద్ షాద్‌నగర్ పోలీసులకు చిక్కినట్లు తెలిపారు. కంచే చేను మేసిన చందంగా తప్పుచేసి ఇరుక్కున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ గులాం సుల్తాన్ అహ్మద్, అంజద్‌లను పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రూ.75 వేల విలువ గల ఈ గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని తన వరుసకు బాబాయి అయిన గులాం సుల్తాన్ అహ్మద్‌తో కలిసి గంజాయి విక్రయాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ కేసును శంషాబాద్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని, ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ దేవరాజ్‌ను అభినందిస్తూ వారికి తగిన రివార్డు కోసం పై అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**ఆమనగల్లు, జూన్5, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందుతాయని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డినారాయణరెడ్డితెలిపారు. ఇందిరమ్మఇళ్లు, రాజీవ్‌యువ వికాసం పథకాలు నిరుపేదల సంక్షేమాభివృద్దికి దోహదపడుతాయని ఆయన తన అభి ప్రాయం వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని శివాలయం నగర్ పరిధిలోని ఆదర్శనగర్‌కాలనీలో బోడనరేష్‌కు మంజూరైన ఇందిరమ్మఇళ్ళు నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రారంభించారు. ఈసంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ సర్కారు పేద, మధ్య తరగతి ప్రజలకు తోడ్పాటునందించే పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని, పైరవీలకు వీలులేకుండా నిజమైనఅర్హులకే అందుతున్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రతిగ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని, ఈపథకం దేశానికే ఆదర్శమన్నారు. గూడు లేని అభాగ్యులకు ఇందిరమ్మ ఇళ్ళు సొంతింటి కల సాకారం చేస్తుందని వివరించారు. నిరుద్యోగ యువతను స్వయం ఉపాధి వైపు బాట వేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకం రూపకల్పన చేసి అమలు చేస్తున్నారని, రూ. 50 వేల నుండి రూ. 4లక్షల వరకు నాలుగు విభాగాలుగా విభజించి సబ్సిడీతో ఆర్ధిక సహాయం చేస్తుందన్నారు. దీంతో స్వయం ఉపాధి అవకాశాలకు మార్గం సుగుమం అయ్యి యువత జీవనోపాధి పొందుతారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు, సిద్దాంతాలకు ప్రజలు బాసటగా నిలవాలనికోరారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు రాష్ట్రప్రభుత్వంఎ ల్లప్పుడూ తోడ్పాటునందిస్తూనే ఉంటుందని కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, గుర్రం కేశవులు, అప్పంశ్రీను, కృష్ణానాయక్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మెకానిక్‌బాబా, ఎంగలి ప్రసాద్, అవ్వారి శివలింగం, పెంటయ్య, తాళ్ళ రవిందర్, ఖాదర్, మల్లేశ్‌నాయక్ ఎ ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన మేడ్చల్ బిజెపి నాయకులు

**ప్రజా సమస్యలను పరిష్కరించాలి**
**అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని డిమాండ్**

మేడ్చల్, జూన్ 5. ప్రభాతవార్త : మేడ్చల్ మున్సిపాలిటీలోని ప్రజా సమస్యల పై మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిని బీజేపీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు గురువారం కలిశారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాలేదని, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని బస్తీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమం కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు కమిషనర్‌కు తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని లేని ఎడల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఇండ్లు కావని, ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న ఇండ్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులకు, వారి చెప్పిన వారికి మాత్రమే మంజూరి చేయడం సబబు కాదని అన్నారు. ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీ వారు మాత్రమే ఉండటం వల్ల ఇలా జరుగుతున్నదని, కమిటీలో అన్ని పార్టీల వారికి భాగస్వామ్యం కల్పించాలన్నారు. వెంటనే సర్వే నిర్వహించి అనర్హులను తొలగించి, అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ సర్పంచ్



తాళ్ళపల్లి మురళీధర్ గుప్త, బీజేపీ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, లవంగ శ్రీకాంత్, జకట ప్రేమ్ దాస్, రాగం అర్జున్, చేర్యాకొమ్ము శ్రీనివాస్ గౌడ్, కానుకంటి వంశీ విజయ్ వంజరి, అవినాష్ చారీ, అర్జున్, పోతు హరిబాబు రెడ్డి, సాకరబోయిన వెంకటేష్, మామిళ్ళ నర్సింగ్ రావు, బొజ్జ రాఘవ రెడ్డి, చీర్ల సత్యనారాయణ, ఈశ్వర్ కురుమ, శ్రీనివాస్ గౌడ్, దగ్గు రాజు, బొజ్జ వంశీ రెడ్డి, మైసరి రాజు, గోపు నాగరాజ్, జకట బాబు రాజు, పికెట్ నర్సింగ్ రావు, డీ.సాయి, నర్సింగ్, రతన్ రాథోడ్ పాల్గొన్నారు.

## 95మందికి ఉచిత కంటి ఆపరేషన్లు



ఆపరేషన్లకు బయలుదేరుతున్న వారిని వారితో నిర్వాహకులు కొట్ల మల్లేశ్

**ఆమనగల్లు, జూన్5, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని శ్రీ సాయి ఆప్టికల్స్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి 150మందికి పైగా హాజరయ్యి కంటి పరీక్షలు పొందారు. అందులో 95 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వీరికి సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు శ్రీసాయి ఆప్టికల్స్ కంటి వైద్య నిపుణులు కొట్ల మల్లేశ్ తెలిపారు. శ్రీసాయి ఆప్టికల్స్ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి వారంలో ఉచితంగాకంటిపరీక్షలు, అవసరమైనవారికిఉచిత ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు నిర్వాహకులు కొట్ల మల్లేశ్ మాట్లాడుతూ శ్రీసాయి ఆప్టికల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి ఆరోగ్య శిబిరం పేదలకువరం లాంటిదని అన్నారు. సేవాదృక్పథంతో చేపడుతున్న శిబిరానికి ప్రతినెల మంచి స్పందన వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉచితఆపరేషన్లతోపాటుఉచితప్రయాణం, భోజనసౌకర్యంకూడా కల్పించినట్లు మల్లేష్ పేర్కొన్నారు. ప్రతినెలజరిగే ఉచిత కంటి ఆరోగ్య శిబిరాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కొట్ల మల్లేష్ కోరారు. కంటివైద్యనిపుణులు కొట్ల శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్లికి ఆర్థిక సాయం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్5) :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాయికల్ గ్రామానికి చెందిన బ్యాగరి అంజయ్య, యాదమ్మల కూతురు స్వాతి వివాహానికి కమ్మరి శ్రీనివాస్ రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశప్ప గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు అంతయ్య, యాదగిరి, చెన్నయ్య, చిన్నయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణవాయువు ఇచ్చే మొక్కలు నాటి సంరక్షిద్దాం



**నందిగామ జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటిసంరక్షి ద్దామని నందిగామ మండల ఎంపీడీవో సుమతి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రంగాపూర్ లో మొక్కలు నాటారు. సమస్త జీవకోటి జంతు జాలం బతకాలంటే మొక్కలు నాటలన్నారు. పర్యావరణాన్ని హానిచేసే ప్లాస్టిక్ భూతాన్నిసైతం నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలిఅన్నారు. వర్షాకాల సమీపిస్తున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, రోగాల బారిన పడకుండా అప్రమత్తం కావాలని సూచించారు. మొక్కలునాటేందుకు ఊరువాడ ఉద్యమంలా కదిలి ఆకుపచ్చని తెలంగాణగా మార్చి భావితరాలకు బహుమతి ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ చారి, కారోబార్ సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారం



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్5) :** సామాన్యుడి సొంతింటి కలను సాకారం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అర్జున్ లక్ష్మణ్ అన్నారు. గురువారం వార్డులో నిర్మిస్తున్న లబ్దిదారుల ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. లబ్దిదారులుసువర్ణ, కళమ్మ, జాఫర్, పద్మలతో మాట్లాడి నిర్మాణ వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వనిబంధనల ప్రకారంఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలన్నారు.

### ప్రకృతిని రక్షించుకుందా..

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్) :** ప్రకృతిని రక్షించి భవిష్యత్తును కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు తప్పక మొక్కలు నాటాలని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల కాలనీ పార్కులో ప్రపంచ వన మహోత్సవం సందర్భంగా మహ్మద్ అలీఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీత, మాజీ ఎంపీటీసీ చెంది తిరుపతిరెడ్డి, మొక్కలు నాటారు. పట్టణంలోని పలు కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని ప్రతిఒక్కరు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించాలని, చెత్తాచెదారాన్ని మున్సిపాలిటీకి సంబంధించిన ఆటోలలో వేయాలని కోరారు. వాణిజ్య సముదాయాల యజమానులు వృత్తి వ్యాపార నోటీసులు తీసుకోవాలని, అదేవిధంగా తడి, పొడి చెత్తపై కమిషనర్ సునీత అవగాహన కల్పించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే శంకర్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్5):** షాద్‌నగర్ పట్టణంలోని కుంట్ల నారాయణరెడ్డి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జాకారం మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ కూతురు వివాహానికి ఎమ్మెల్యే శంకర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన, మాజీ ఎంపీటీసీలు చెంది తిరుపతిరెడ్డి, కెకె కృష్ణ, కుమారస్వామి గౌడ్, కొమ్ముకృష్ణ, సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బిజెపి నాయకులు

**శామీర్‌పేట్, జూన్5, ప్రభాతవార్త:** అలియాబాద్‌మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేకర్‌ను బీజేపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్, యువమోర్చా అధ్యక్షుడు శరత్ కుమార్, మాజీ సర్పంచ్ రోజా రాణి అశోక్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు రెడ్డి, నరేందర్ రెడ్డి, కొంగ భాస్కర్, మల్యాల మహేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

షాద్‌నగర్ ఆర్డీవో ఎస్.ఆర్.సరిత

**షాద్‌నగర్, (ప్రభాతవార్త, (జూన్5) :** భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని షాద్‌నగర్ ఆర్డీవో ఎస్.ఆర్.సరిత పేర్కొన్నారు. గురువారంమండలపరిధిలోనిమొగిలిగిద్ద గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సును తహసీల్దార్ పార్థసారథితో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సరిత మాట్లాడుతూ భూభారతి నూతన చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరిపోల్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలో పైలట్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఎక్కువగా ప్రజలు తప్పుల సవరణలు, విరాసత్, ఇతర అంశాలపై రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సదస్సులలో పరిష్కారం అయ్యే అంశాలను ఇక్కడే పరిష్కరించి ప్రొసీడింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఆ తర్వాతదశలప్రక్రియలలోభాగంగాసమన్వయంతోసానుకూలంగా పరిష్కరిస్తా మని ఆర్డీవో తెలిపారు. ప్రజల వద్దకే రెవెన్యూ సదస్సులు -డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌సింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో రైతులు పలు సమస్యలు అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా గ్రామంలోని మామిడికుంట చెరుకు సంబంధించిన 50 ఎకరాల చెరువుకి బాట లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, దీంతో గ్రామానికి



:దరఖాస్తులు స్వీకరిస్తున్న షాద్‌నగర్ ఆర్డీవో

సంబంధించిన ఆయకట్టు రైతులు గ్రామ పెద్దలు, మాజీ ఎంపీటీసీ పోచయ్య, కాశిరెడ్డిగూడ తొలి సర్పంచ్ దీనా శంకర్ యాదవ్, మాజీ సర్పంచ్ పరశురాం, మాజీ వార్డు సభ్యులు ఎల్లయ్య, వెంకటయ్య గౌడ్, పోలె శ్రీహరి, రైతులు కలిసి డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజలకు ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. మామిడికుంట చెరువు బాటకు సంబంధించి అవకాశాలను పరిశీలించి బాటను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు.

# బస్సును పునరుద్ధరింపచేయాలని ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి



**తలకొండపల్లి జూన్4, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలానికి గతంలో నడుస్తున్న ఆర్టీసీ బస్సును నిలిపివేయడంతో అదే రూట్లో మళ్ళీ ఆర్టీసీ బస్సును పునరుద్ధరింప చేయాలని కోరుతూ బుధవారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికిగట్టు ఇప్పల పల్లి గ్రామస్తులు వినతిపత్రం అందించారు. గతఎన్నో సంవత్సరాలుగా కల్వకుర్తి నుంచి మార్చల మీదుగాజిల్లెల్ల, జకినాలపల్లి, గట్టిపల్లపల్లి, మెదక్ పల్లి, రాంపూర్, చంద్రధన, తలకొండపల్లి వరకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో ఆర్టీసీ బస్సు నడిచేదని గత కొన్ని సంవత్సరాలుగా ఈ బస్సును అర్థాంతరంగా నిలిపివేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రతిరోజు తలకొండపల్లి మండలకార్యాలయాలకువివిధపనుల నిమిత్తంవెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, రవాణా సౌకర్యం లేక నిరుపేద ప్రజలు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి బస్సు గురించి వివరించగా వెంటనే కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషినికి ఫోన్ చేసి మాట్లాడారు. గతంలో కల్వకుర్తి నుంచి తలకొండపల్లి వరకు వెళ్లే ఆర్టీసీ బస్సును వెంటనే పునరుద్ధరింప చేయాలని తెలిపారు. స్పందించిన డిపో మేనేజర్ సుభాషిని హుటాహుటిన కల్వకుర్తి, జకినాలపల్లి ,గట్టు ఇప్పల పల్లి మీదుగా తలకొండపల్లి వెళ్లే రోడ్డు మార్గాన్ని రోడ్డు మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుభాషిని గ్రామస్తులతో మాట్లాడుతూ కల్వకుర్తి నుంచి యధావిధిగా తలకొండపల్లి వరకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె రేణు రెడ్డి, నాయకులు అంజయ్య, శివకుమార్, నరేందర్ గౌడ్, మల్లేష్, శ్రీనివాసులు, రాములు, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి భౌతికకాయానికి నివాళులు



**శామీర్‌పేట్, జూన్ 5, ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివనిటీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మాజీ శాసన మండలి సభ్యుడు, శామీర్‌పేట్ మండల పరిధి అంతాయిపల్లి గ్రామ వాస్తవ్యులు మాగం రంగా రెడ్డి ఈ నెల 4న ఆకస్మికంగా పరమపదించారు, ఆయన మరణ వార్త తెలుసుకొని గురువారం టీపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి అంతాయిపల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరంఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ 35ఏళ్ల పాటు ఆయనతో కొనసాగిన సన్నిహిత అనుబంధం, ఆయన నిజాయితీ, పార్టీ పట్ల అంకితభావాన్ని మేముమరువలేనివని అనానరు. తొలి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా యువతను ప్రోత్సహించిన నేత అని, వివాదాలకు దూరంగా ఉండి అందరితో సత్సంబంధాలు కొనసాగించిన మంచి మనిషి మాగం రంగారెడ్డి అన్నారు. ఆయన అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కి శంకర్ గౌడ్, తూంకుంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాణాల జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, మాజీ వార్డు సభ్యులు సొగడు బాలరాజు, దేవరయాంజాల్ రెడ్డి సంఘం అధ్యక్షులు కట్ట శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



**షాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని ఆర్డిఓ చంద్రకళ అన్నారు. మండలంలోని కేసారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్డీవో పాల్గొని మాట్లాడారు. భూముల సమస్యలను పరిష్కరించేందుకు పల్లెల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్నిఆయాగ్రామాల ప్రజలు పూర్తిస్థాయిలో సదునియాగం చేసుకోవాలని అన్నారు. అనంతరం క్యాస్ట్, జెండర్ కరెక్షన్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించారు

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిసిపికోటిరెడ్డి




**శామీర్‌పేట్, జూన్ 5, ప్రభాతవార్త :** శామీర్‌పేట్ మండలంలోని జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్‌ను గురువారం మేడ్చల్ డీసీపీ ఎన్ కోటి రెడ్డి సందర్శించారు. అదే విదంగా బక్రీద్ పండగ సందర్భంగా అచ్చాయిపల్లి గ్రామ వద్ద రాజీవ్ రహదారిలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్ పోస్ట్ ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ లో రికార్డులను పరిశీలించి, పోలీసు స్టేషన్ సిబ్బందికి అదేవిధంగా చెక్ పోస్ట్ దగ్గర గల సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న పోలీసు స్టేషన్ పనులను తనికి చేశారు.

# కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల పదవులు ఇవ్వాలి

పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కు వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్5):** షాద్‌నగర్ నియోజకవర్గం నుండి ముఖ్యమైన నాయకులను కార్పోరేషన్ చైర్మన్ , రాష్ట్ర కార్పోరేషన్‌లలో డైరెక్టర్లుగానియమించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్రప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధిష్టానాన్ని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేనిపార్టీగా అందరుకలిసి ఐకమత్యంగాగతఅసెంబ్లీ, పార్లమెంటుఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి మెజార్టీ సాధించారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏదైనా కార్పోరేషన్‌లోచైర్మన్‌పదవికితాము సూచించిన నాయకులకునియామకంకోసంవినతిపత్రంద్వారా అధిష్టానానికి సూచించారు

ముఖ్యంగా కార్పోరేషన్ చైర్మన్ జాబితాలో స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి, ఆర్యవైశ్య నాయకుడు ఆగీరు రవికుమార్ గుప్తాలకు సామాజిక న్యాయం ప్రకారం కార్పోరేషన్ పదవులు కేటాయించాలని కోరారు.

నియోజకవర్గంలో మరికొందరు అంకితభావంతోఉన్న నాయకులను వివిధ రాష్ట్ర కార్పోరేషన్లలో డైరెక్టర్లుగా నియమించడం కోసంసదరునాయకుల పేర్లను పరిశీలించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్టూరి జగదీశ్వర్



వినతిపత్రం అందజేస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్

(బలిజ), జానంపేట నాగమణి (ముదిరాజ్), మహమ్మద్ ఇబ్రహీం (మైనారిటీ), రాయికంటి కృష్ణారెడ్డి (రెడ్డి), జరపుల నెహ్రూ నాయక్ (లంబాడా), బాదేపల్లి సిద్ధార్థ (మాదిగ), జిల్లెళ్ల రాంరెడ్డి (ఓసీ)ల పేర్లనుపరిశీలించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభ్యర్థించారు. టీపీసీసీచీఫ్‌మహేష్‌కుమార్ గౌడ్ సారథ్యంలో నియోజకవర్గంలో పార్టీతిరుగులేనిఅభివృద్ధి సాధిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వానికి పార్టీ ఒకమంచి పేరు తీసుకువస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు



**తలకొండపల్లి జూన్ 5, ప్రభాతవార్త;** తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకుఇండ్లునిర్మించే కార్యక్రమానికి శంకుస్థాపనలు కొనసాగుతున్నాయి. ఆయాగ్రామాల్లోని గ్రామ కార్యదర్శులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని లబ్ధిదారుల ఇంటి స్థలం వద్ద కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేస్తున్నారు. గురువారం నాడు మండల పరిధిలోని వెంకటరావుపేట్ గ్రామంలో మాజీ ఎంపీపీ లక్షీ ్మదేవి రఘు రాములు, దేవుని పడకల గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం, ల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటి వద్ద శంకుస్థాపన చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుపేద లందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు వారి ఈసందర్భంగా చెప్పుకొచ్చారు. గ్రామ కార్యదర్శులు జమినుద్దీన్, ఆశీస్సు రెడ్డి, సురేందర్, గౌస్ జంగయ్య రాములు మైసయ్య, రాములమ్మ బిక్షపతి జంగయ్య శంకం "రవికృష్ణయ్య రామస్వామి తదితరులున్నారు.

## మాదిగ ఎమ్మెల్యేలకు క్యాబినెట్‌లో అవకాశం కల్పించాలి

-చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వినతి



**చేవెళ్ల, జూన్5, ప్రభాతవార్త** తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో మాదగ ఏమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్‌కు చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వినతి పత్రం సమర్పించారు. గురువారంలో డీల్లీకి వెళ్లి వారి కార్యాలయాల్లో వారిని కలిసి తెలంగాణలోని మాదిగ సామాజిక వర్గానికి చేందిన ఏమ్మెల్యేలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరారు. త్వరలో జరుగనున్న మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వచీఫ్‌విప్ అడ్లూరు లక్ష్మణ్, మానకొండూరు ఏమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఏమేమ్మల్యే దుబ్బ సామ్యూల్‌లు పాల్గోన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత

**జిల్లేడుచౌదరిగూడెం, జూన్5,** ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ సమాజంలో ప్రతిఒక్కరు భాద్యతగా తీసుకోవాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని ఎల్కగూడ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపిడిఓ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కలు నాటి పెంచడం వల్లన కాలుష్య నివారణ జరుగుతుందని అన్నారు. అలాగె సకాలంలో వర్షాలు కురిగే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టేంట్లు లక్ష్మారెడ్డి, దేఒజి, పంచాయితీకార్యదర్శులురవీందర్, ఆనంద్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

-మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్



పర్యావరణ పరిరక్షణ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్

**కొడంగల్, జూన్ 5ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలోభాగంగా గురువారం నాల్గవ రోజు కొడంగల్ పురపాలక సంఘంలో అన్ని వార్డులలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పరా ్యవరణ, ప్లాస్టిక్ నిషేదంపై నినాదాలతో పట్టణ ప్రజలకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడరాదు అని చెట్లు నాటుదాం-పచ్చదనాన్ని పెంచుదాం, తడి చెత్త పొడి చచెత్త వేరు చేయుట, సిజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరంప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే ఉమెన్‌ఫర్‌ట్రీఎన్ అమృత్ మిత్ర ఇన్షియెటివ్ కభాగంగా శ్రీనివాస్‌రెడ్డి ఎన్‌క్లేవ్‌లోమొక్కలునాటారు. ఎని ్వరాన్‌మెంట్‌ఇంజనీర్ భరత్‌కుమార్, మున్సిపల్‌మెప్మా సిబ్బందితోపాటుపట్టణప్రజలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళశవం లభ్యం

**పూడూరు, జూన్ 6, ప్రభాతవార్త :** గుర్తు తెలియని మహిళమృతదేహం లభ్యమైన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని కండ్లపల్లి శివారులోని నీలగిరి చెట్లదగ్గర గురువారం సుమారు 55-60 సంవత్సరాల మధ్య వయస్సుగల్ల గుర్తుతెలియని మహిళశవం లభించింది. మహిళ చనిపోయి మూడురోజులు అయ్యిఉండవచ్చని అనుమానం వ్యక్తంచేశారు. మృతి చెందినమహిళచేతికిగాజులు, ఎడమచేతికిఉంగరం, బ్లూకలర్‌చీర, ఆకు పచ్చ రంగు జాకెట్టు దరించి ఉందని, తెల్లటి వెంట్రుకలు ఉన్న ఈమె బిక్షాటన చేసే వ్యక్తిగా అనుమానిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## ఉరి వేసుకొని యువకుడి మృతి

**షాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన ఘటనషాబాద్ పరిధిలోని ఎట్లఎర్రవల్లి గ్రామంలో వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గణేష్(25) అనే యువకుడు ఈనెల4న సాయంత్రంకటింగ్ చేయించుకుంటాననిఇంట్లో చెప్పి బయలు దేరాడని, ఎంతకుతిరిగిరాకపోవడంతోకుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు వద్ద వెతికారన్నారు. గణేష్ వ్యవసాయ పొలంలో బైక్ ఉన్న విషయాన్నిగుర్తించినస్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా ఘటనస్థలానికివెళ్లిపరిశీలిస్తే కానుగుచెట్టుకు గణేష్ ఉరివేసుకొని కనిపించాడన్నారు. పోలీసులకుసమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించినట్లు తెలిపారు మృతుడి తల్లి మణెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు షాబాద్ పోలీసులు తెలిపారు.